ఆడిటోరియంలో జనం క్రిక్కిరిసి వున్నారు
ఆంధ్రాయునివర్సిటీ కాన్వొకేషన్ థియేటరది.
నిండా నిండితే పదిహేను వందల దాకా పడతారు
ప్రేక్షకులు ఎంతో అందంగా, హుందాగా, క్రమశిక్షణతో
కలివిడి కలివిడిగా వున్నారు – సంతోష వెల్లువల డోలాయమానం.
మగాళ్ళ కంటే ఆడజనమే ఎక్కువగా వచ్చారా అన్నట్లుంది –
గానీ పురుషుల కంటె స్త్రీలు ఆపాటి తక్కువమందుంటారు.
ముద్దొచ్చే పిల్లలు పుష్టిగా తలిదండ్రుల ప్రక్కగా కూచొని
స్టేజీ వంక నవ్వుతూ తేరిపార చూస్తున్నారు.
వాళ్ళ చూపుల్లో వెన్నెల తెమ్మెరలు రేగుతున్నాయి.–
పద్మ డాన్సు ప్రోగ్రాం–
పట్నంలోని మ్యూజిక్ క్లబ్ ఏర్పాటు చేసింది–
పేరుకు మ్యూజిక్ క్లబ్‌గానీ – లలితకళల నన్నింటినీ
పుష్కలంగా పోషిస్తోంది – సర్వ కళాప్రియులందరు
దానిలో సభ్యులుగా చేరారు–
కళోపాసన అలౌకికానందాన్ని ప్రసాదిస్తుంది
లౌకిక పరమైన విషాదాన్ని తుడిచిపెడ్తుంది–
ఇటీవలే నగరం పెరుగుతున్న కొలదీ–
కళోపాసకుల సంఖ్య పుంజుకుంది–
పద్మ జగద్విఖ్యాతిగన్న నర్తకీమణి
మనిషిపొట్టిదైనా అందమైన రూపం
శరీరంలో మిగతా అవయువాలకంటె – ముఖం
పొడవైనది – నునుపైనది – వెడల్పయినది –
ముఖం మొత్తంగా కళ్ళున్నాయా అన్నట్లు – పెద్దకళ్ళు
పెదవులు ప్రపోర్షనేట్‌గా తీర్చి దిద్దినట్లున్నాయి–
అందులో వెలిగే నవ్వు మత్తుగొలుపుతుంది
పద్మ భరతనాట్యం చేస్తుంది – కూచిపూడినభినయిస్తుంది–

ఇంకా 'వాతాపి గణపతిం' పాట ప్రారంభంకాకపోవడంతో
సీటుమీద కూచున్న ఆయన మనసు తాపీ పడింది–
ప్రకనున్న వాళ్ళనెవర్నో పలకరించాడు – నవ్వాడు కూడాన్ను
పెదవుల పర్యంతమూ బొద్దు మీసం క్రింద విచ్చుకున్న
పలువరుస – దానికదే తర్వాత తటాలున మూసుకుంది–
కొత్తవాడైతే వీడు నవ్వాడా! అని జడుసుకుంటాడు.
తొణకని ముఖం సుబ్రమణ్యాంది – దూసుకుపోతున్నట్లుంటుంది–
మ్యూజిక్ క్లబ్‌లో సభ్యుడు – కార్యకర్తకాడు–
టంచనుగా చందా చెల్లించేస్తాడు – ప్రతి ఏడాది–
ఒక్క ప్రోగ్రాం కూడా మిస్ కాడు – ఏ ప్రోగ్రాంకీ –
పెళ్ళాం పిల్లలనుతేడు–
టైముండదతనికి – బిజీ బిజీ డాక్టరు –
తీరికలేని ప్రాక్టీసు – ఇలాంటి ప్రోగ్రామ్‌కయితే
వస్తాడు గానీ సినిమా కూడా చూడడు.
భలేమనిషి – మరే వ్యసనమే లేదు.
రెండు చేతులా సంపాదిస్తాడు – డాబు
దర్పం లేవాయనకు
సుబ్రమణ్యాం డాక్టరంటే ఎల్లమ్మతోటలో అందరికీ గురి–
సుబ్రమణ్యాం విశాఖపట్నం వాడు కాదు–
ఎక్కడనుంచో కొట్టుకొచ్చాడు–
విశాఖలో స్థిరపడి – అప్పుడే ముప్పయయిదేళ్ళు కావస్తోంది–
పదేళ్ళ పిల్లాడప్పుడు చోడవరంనుంచి
పట్నం పారిపోయివచ్చాడు–
దిక్కుమొక్కు లేని ప్రాణం – ఎవరు ఖాతరు చేస్తారు
ఆస్తిపాస్తులున్న వాడేగానీ – తండ్రి–
తాగి తాగి – ముండలకు తగులబెట్టి –
హారతి కర్పూరంలా ఆస్తిని కాల్చి – టపీమనిచచ్చిపోయాడు
అప్పటికి సుబ్రమణ్యాం అయిదో క్లాసు పాసయ్యాడు
తల్లి దుక్కముక్కలా వుందిగానీ – ఏ పనీ చేతగాదు–

# నాట్య ప్రియమధు

తయ్యూర వెంకట రమణమూర్తి

సృజనాత్మకమైన కళాకారిణి
ఆమె కళా కౌశలాన్ని వర్ణిస్తూ – ఇంగ్లీషులో
పెద్ద కరపత్రం పంచిపెట్టారు.
ఆ కరపత్రం నిండా – కూచిపూడి భంగిమలో నున్న
పద్మ చిత్రం లేత ఊదారంగులో పేజీ లోలోపల
ముద్రించి వున్నారు
పద్మ పేరు వింటే చాలు – వేలం వెర్రిగా జనం
పరుగెత్తుకు వస్తారంటే అతిశయోక్తి కాదు–
పద్మకు పెళ్ళి కాలేదు–
కళారాధనే ధ్యేయంగా పెట్టుకున్న వనితామణి
వయసు ఇరవై అయిదు దాటదు
సుబ్రమణ్యాం చాలా బిజీ బిజీగా వచ్చి ముందు సీట్లో
కూచున్నాడు
ఆలస్యమైపోతానేమోనన్న భీతి ఆయన ముఖాన్ని చుట్టివుంది–

అక్షరం ముక్క రాదు.
ఎదురు కొట్టు షావుకారు పోషిస్తానంటే – అక్కడికి సర్దుకు పోయింది.
సుబ్రమణ్యాం దిక్కు దివాణం లేక–
తల్లి గొడుగులో దిక్కులేక – విశాఖపట్నం
పారిపోయి – నేను ఫలానాకులం వాణ్ణి
చదువుకోపోతే కడుపు మాడి చస్తానని
పచ్చగా కనిపించే ప్రతివాడి దగ్గర మొరపెట్టుకున్నాడు
బక్కమూతి ?రవ ముఖం నాదస్వరం వాయిస్తోంది
అంచెలంచెలుగా ప్రేక్షకలోకాన్ని గగన తలానికి చేరుస్తోందా స్వరం.
'ఈ లీల పాడెద'
నాదస్వరం – పాటస్వరం పెనవేసుకుపోయినట్టున్నాయి.
ఆ పాటే ఆయన తెల్లవారినంతవరకు వాయించగలడు
ఎత్తుపాటి వాల్తేరు కొండలను కరిగించి – రంగరించి
ప్రక్కనున్న బంగాళాఖాతంలో కలిపేయగలడు

సుబ్రమణ్యం తన్మయత్వంతో నాదస్వరం వింటున్నాడు
దీక్షతో వింటున్న ఆయన ముఖంలో వెలిగీ వెలగని నవ్వు
గైనకాలిజిస్టాయన్ - ఆడాళ్ళ జబ్బుల స్పెషలిస్టన్నమాట
ఎల్లమ్మతోటలో తన క్లినిక్ చుట్టూ - ఉదయం ఏడునుంచి
పదిగంటలవరకు - సాయంత్రం అయిదు నుంచి పది గంటల
వరకు ఎడతెరిపిలేని స్త్రీ జనం ప్రవాహంగా వస్తూ పోతుంటారు
ఆడాళ్ళకి ఇన్ని జబ్బులుంటాయా - అలగాజనం
కూలిజనం నివసించే ఆ ప్రాంతంలో రోగాలకు కొదవేంటి?
అలికేసిన ముఖాలతో - ఆరిపోయిన ఒళ్ళుతో
చింపిరి చింపిరి జుత్తుతో మాసీ మాయని కోకలతో
కొడిగొట్టుకుపోయిన కళ్ళతో - చేతుల్లో నకనకలాడే పిల్లలతో
ఒకటే జనం క్లినిక్ దగ్గర
సుబ్రమణ్యం ప్రాక్టీసే ప్రాక్టీసు-
ఎవరికైనా కళ్ళు కుట్టాల
చదివితే M.B.B.S. చదవాలి - కూటికి గతిలేని మిగతా
చదువులు చదివితేనేం - చదవకపోతేనేం-
చెంగల్రావు పేటలో సుబ్రమణ్యం ఆర్తనాదం వినే నాధుడు దొరికాడు-
నలభయ్యేళ్ళ వయసులో ఆయన నల్లగా వున్నాడు
పోర్టులో వుద్యోగం - పేరు విశ్వం
సుబ్రమణ్యం కులంవాడే - అనకాపల్లిలో భూమి పుట్రా
వున్నవాడే
కుర్రాడిలో తెగువ - తెలివి కన్పించాయి విశ్వానికి -
తమ ఇంటి దగ్గర





చాకిరీ చేస్తే గంజిపోస్తామన్నాడు
తలూపాడు కుర్రాడు
సంతోషంతో వూపిరాడలేదు - మాట పెగల్లేదు-
విశ్వం ఇంట్లో నిండీ నిండని పదిహేనేళ్ళచిన్నది.
ఇల్లు నీట్‌గా సంపన్నంగా వుంది
మరే అలికిడీ లేదు - పిల్లా జెల్లా వాసన లేదు-
దేవుడు చచ్చిపోయిన గుడిలా వుందా ఇల్లు.
పదిహేనేళ్ళ పడుచు విశ్వం కూతురేమో
కాదు కాదు పప్పులో కాలేశాడు సుబ్రమణ్యం
విశ్వం పడుచు పెళ్ళాం రెండోది - పేరు కాంతం
దగ్గరి చుట్టం పిల్లే - వెనకాముందూ లేనిది
మొదటి భార్య ఎండా-గాలీ సోకకుండా పెరిగితే
ఆవిడకు జబ్బుకాని జబ్బు చేస్తే- మందులు తినినది
తెలివిలేని మరణాన్ని కౌగలించుకుంది-
మైక్ ముందు పద్మ నిలబడింది
తంజావూరు నేత చీర ధరించింది
నాట్యతారకు కావలసిన అలంకరణంతా చేసుకుంది




స్వపరిచయ వాక్యాలు పలుకుతోంది-
ప్రేక్షకుల ముందు వరుసలో కూచున్న గురువులకు-
గురుతుల్యులకు నమస్కార బాణాలు విసిరింది-
నవనవలాడే యూనివర్సిటీ యువకులు
ముప్పయ్యోపడి మాటున తరుణ సంసార జీవితాన్ని
గడుపుతున్న అందాల జంటలు
సంసార జీవితంతో అలిసిపోయి - జీవితంలో ఏదో ఒడ్డున
నిలదొక్కుకుని కొత్త ఆనందాల పొంగులకోసం
అర్రులు చాస్తున్న సుఖ పిపాసులు
ఎందరెందరో కళాచాతకపు పక్షులు ఆసీనులై వున్న
సభా ప్రాంగణం ఎదుట జున్ను తింటున్నట్టు
పద్మ పరిచయ వాక్యాలను సంక్షి ప్తీకరించింది.
సుబ్రమణ్యం అందమైన రూపాన్ని ప్రేమిస్తాడు - ఆస్వాదిస్తాడు.
M.B.B.S. చదువుతున్న రోజుల్లో
కొండమీద - ఆంజనేయుడి గుడి సరసన
వసంతతో గడిపిన సాయంసమయాలు
ఈశ్వరుడి కోవెలకని - వసంత యారాడు కొండకొస్తే
ఆవిడతో గడిపిన పగళ్ళు - మరువరాని రాత్రుళ్ళు
వసంత మేఘమంతటి మార్దవం గొలిపే ఆవిడ శరీర సోయగాలు
ఏవవి? ప్రకాశ్‌తో కలిసి థేమ్స్ నదీ తీరానికి చేరుకున్నాయి
ఎదురుగా జాలువారే ఇంగ్లీషుభాషలో
చాకచక్యంతో చిరునవ్వుతో మాటాడుతున్న పద్మ
ఈవిడ ఎవరినైనా ప్రేమిస్తే - ఆ ప్రేమ వికలమైతే-
ఈవిడ కేదైనా జబ్బు చేసి - నా దగ్గరి కొస్తే-
రూపమిదే-రంగూ-ఇదే ఇదే-పేరేంటో గుర్తుకురావడం లేదు
నెలరోజులు క్రితం కామోసు -
ఇంటి ఎదుట గూని గుమాస్తా మత్తు మాటల్లో పడి.
నెల తప్పి - ఇంట్లో తన్నులు తిని
ఎబార్షన్‌కై తన క్లినిక్ చేరుకుంది-
చూస్తే పేదది ఆకర్షణీయమైనది-
ఏడ్చి ఏడ్చి కళ్ళు వాచిపోయినది - బెరుకుతనంతో వసివాడినది
ఎబార్షనేగా - జరిగిపోయింది - కష్టరహితంగా
ఫీజు రెండువందలు - తన గుండెల్లోనుంచి వలిచి ఇచ్చి-
తల్లితో రిక్షాలో పోయిన ఆ పసితలు పసితలా! శవాల ప్రతిరూపాలు
కాంతం ముఖం చూడటానికి కోపంగా వున్నా
ఇంపుగా - కవ్వింపుగా వుంటుంది -
అమాయకత్వం కొట్టొచ్చినట్టుగా కన్పిస్తుంది
చిరుపాటి వయసు పెంకితనపు చారలు లేకపోలేదు
సుబ్రమణ్యం బట్టలుతికేవాడు - ఇల్లు వూడ్చేవాడు
అంట్లు తోమేవాడు - బజారు పనులన్నీ చకచకా చేసేవాడు
కాంతం పెంచుతున్న కుక్కను సాయంకాలం పూట
ఇటూ, అటూ తిప్పేవాడు - బయట ప్రపంచం గమనించేవాడు
పేదవాడి నికృష్టపు బతుకు - తనలాంటి వాడి-
సంపన్నుడి టెంపరి తనపు బతుకు
తెలివిగల ప్రాణం గనుక - అంచెలంచెలుగా
ప్రతీ క్లాసు ఫస్టులో పాసయి - పియుసిలో.
బయొలజీ సైన్సులలో 85శాతం మార్కులు తెచ్చుకుని
స్కాలర్‌షిప్‌తో M.B.B.S. పూర్తి చేసి-
కింగ్‌జార్జి హాస్పటల్‌లోనే వుద్యోగంలో చేరాడు.
ఇరవయి నాల్గవ ఏటకే 'పకడ్‌బందీ' మనిషిగా యారయిన సుబ్రమణ్యం
హాస్టలు తిండితో కండలు పెంచి-అందంగా కాకపోయినా బలంగా పెరిగాడు
-విశ్వం ఇల్లు మాత్రం మరువలేదు.
ముప్ఫయ్యేళ్ళ కాంతం-ఆరముగ్గిన మామిడి పండులా వుండేది
తరగని అందంతో-తనివిదీరా పెరిగిన ఒళ్ళుతో
రుష్యశృంగుణ్ణయినా నిలబెట్టే గలదు.
కాంతానికి కడుపు పండలేదు-విశ్వానికి రిటైరయ్యే వయసు
పిల్లా జెల్లా లేకపోవటంతో - నిస్సత్తువుగా వుండేవాడు విశ్వం
కాంతం - సుబ్రమణ్యం చలాకీ చలాకీగా -వుషారు వుషారుగా
వుండేవారు-విశ్వం చూసీ చూడనట్టుండేవాడు-
కాంతానికి కడుపొచ్చింది-సుబ్రమణ్యం బరువుబాధ్యతలు మోస్తానన్నాడు
విశ్వాన్ని ఉద్యోగం మాన్పించేసి-బిజినెస్‌లోకి తోసాడు
సుబ్రమణ్యం గౌరవంగా పెళ్ళి చేసుకున్న పిల్ల
కాంతంతో ఆయన ప్రణయ సల్లాపాలు చూసి-చీ కొట్టి
కన్నారింటికి పోయి-మొగుడు మీద దావా తెచ్చింది
అప్పటికే ప్రాక్టీసు అందుకున్న సుబ్రమణ్యం-పారిపోయిన పెళ్ళానికి
మనోవర్తి ఏర్పాటు చేసాడు-
పద్మ అపురూపమైన కళాకారిణే
నాట్యంలో కొత్తప్రయోగాలు చేసి-సాటి కళాకారుల చేత
ప్రేక్షక జనం చేత 'ఓహో' అనిపించుకుంది ఎన్ని మార్లని?
గణపతి పూజకు కొంగ్రొత్త నాట్యం రూపొందించింది
మునికుమార్తె వేషంలో నర్తకి
గణేశ్వరుడు నృత్యమాడే రీతిలో
అంటే-ఏనుగుతలతో బొజ్జ గణపతి
విన్యాసాలే -భక్తురాలు అనుకరించి
పూజలు చేస్తుందన్న మాట
గణనాధుడు తనవలె మెలికలు తిరుగుతూ-
భక్తి తన్మయత్వంతో నాట్యపూజలు జరిపే
సౌందర్యవతి యైన భక్తురాలి పట్ల
కటాక్ష వీక్షణాలు ప్రసరింప జేయడా-
ప్రేక్షకులు మాత్రం ఆ నాట్యంలో పడి వున్మత్తులై--
'ఓహో నర్తకీమణీ-ఏమి నీ హొయలు
సజీవమైన నాట్యం రాతి విగ్రహానికి
ప్రాణ ప్రతిష్ఠ చేసి-మాచే జోహార్లర్పింపజేస్తోంది'
ఈ నాట్యపూజలో నర్తకీమణి ముఖం-వక్షోజాలు
పిరుదు ద్వయం లయబద్ధంగా వూగుతూ
ప్రత్యేకత సంతరించుకుంది--కళాభిమానులైన
ప్రేక్షకులికి--కోరికను రేకెత్తించే విధంగా--పవిత్ర
విఘ్నేశ్వర పూజకే పరిమితం చేయబడిందా--
అపూర్వమైన ఈ నాట్యం--భరత నాట్యరంగంలో
కొత్త దీపికను వెలిగించ గలదా--అన్నవీ
సహృదయులైన కళావిమర్శకులకు ప్రశ్నావళి-
సుబ్రమణ్యం మాత్రం--నాట్యాన్ని
తిలకిస్తున్నందుకు--తనకు తానే అభినందించుకుంటూ
నాట్యం దైవప్రసాదం--తనకు అరుదైన వరం

# రాజకీయ కార్టూన్




పరమేశ్వరుడు దీనికి ఆది గురువు కావచ్చు-
శివపార్వతుల నాట్యం లాస్యంలో--ప్రపంచం
మనుగడ సాగించవచ్చు - లేక కూలిపోవచ్చు
కానీ తనలాంటి నాట్య - సంగీత ప్రియులకు
పద్మవ ంటి నర్తకీమణులు అందిస్తున్న ఆనందం మాత్రం
అమూల్యమైనది--అమేయమైనది--
కృతజ్ఞతాభావం సుబ్రమణ్యం లో పొంగుతోంది.
ఆమె నాట్యం నవనవోన్మేషంగా ఏకధాటిగా సాగిపోతోంది

ఆమె లేత చిరుచేతులు కాళ్ళు--క్రమం తప్పకుండా నాట్య ముద్రల
రూపుదిద్దుకుంటున్నాయి. నడుము,మోము వాటికి వూతనిస్తు న్నాయి.
ఆమెవాడి చూపులకు వేడెక్కని హృదయం లేదు
ఆమె వంపుసొంపులను ఆస్వాదించని కళ్ళు లేవు--
ఆమె కాలిగజ్జల మోతలు విని కైమెక్కని మనిషి లేడు
ఆమె వెదజల్లిన శృంగారంగుబాళింపులు పడని చోటు లేదు
జక్కనాచార్యుడు మనసునిల్పి చెక్కిన శిల్పమా--
అజంతా ఎల్లోరా గుహలలో ఆనాడు రూపుదిద్దుకొన్న
వర్ణన కందని ముగ్ధ మనోహర రూపమా--
కోణార్క్ గుడిపై మలిచిన కోమల కన్నియయా!
సుబ్రమణ్యం నిమత్త దేహుడై కన్నార్పకుండా తిలకిస్తున్నాడు నాట్యాన్ని--
ఈ నాట్యం--ఈలయ--ఈ పాట--పరంపరగా వస్తున్న
మన సాంస్కృతిక--సాంప్రదాయాలకు గీటురాళ్ళు
సంఘర్షణాత్మకమైన మన సంస్కృతిలో లావణ్యాత్మకమైన మీగడ--
తన కందీ అందని అందమే ఈ ఆనందం--
క్రమ క్రమంగా--అక్రమంగా సుబ్రమణ్యాన్ని ఆక్రమిం చు తొ
హాయి హాయిగా-తేలిక పడుతున్న మనసుపై బాధా దర్పవు ఛాయలు--
పద్మ నాట్యం నిండా ఆనందవు రేఖలే--కళాకాంతులే
సుందరి అందమైన దేహం నిండా జబ్బులే-ఆరని వేడి నిట్టూర్పులేలేత లేలేత
వయసులో ఆమె వంటి నిండా రోగాలేంటి?
ఎవరావిడ-ఎక్కడావిడ-ఆరోజు వేదనా
పూరితమైన ఇంజక్షను తీసుకున్న సుందరి-
ఫీజు. చెల్లిస్తూ కానరాని కన్నీరు వంటి నిండా నింపుకుంది-
నొసళ్ళు దించి తను గమనించాడే-ఫీజుతీసుకుని--ప్రేమగానే-
'మీరు రేపు, మళ్ళీ ఇంజక్షను తీసుకోవాలి--
ఇంజక్షను ఖరీదు ఇరవయి రూపాయిలే--మీకు తెలుసుగా-
మరోభావమే లేదు తన మనసులో
ఇటువంటి జబ్బులు పరీక్షించుతే పాతిక
ఫీజు పెడితే బాగుండును--
జగదంబ జంక్షనులో తన కొలీగు-ముప్పయి
రూపాయలు కక్కనిదే రోగి ముఖం చూడ్డు -
చాలా హాపీ హెల్ప్- డజంట్ కేర్‌పర్ మనీ
పది కేసులుంటే తప్ప క్లినిక్ తెరవడు'

నీకే జబ్బు-నీకే జబ్బుని చెప్పడుగాక చెప్పడు-
సింప్లీ హిరైట్స్‌ది ప్రిస్క్రిప్షన్-మందులు కొనుక్కొని
వంటిలో ఎక్కించుకోవల్సిన బాధ్యత పేషెంట్స్‌దే-
వెరీ జోక్ బిజినెస్
నీవెవరు? నీ పేరేంటి? ఏ నైతే ఏంతే-
దేహం హూనమైపోయేట్టు మొగుడు తన్నాడు-
రోజూ తాగడం-తన్నడం పరిపాటి-
షిప్‌యార్డులో వుద్యోగం-ఏదో టెక్నికల్ జబ్
రకరకాల మెటీరియల్ చాటుగా అమ్మి రోజుకు రెం డొందలు
సంపాదన-
దొంగయితేనేం-పొరుగువాళ్ళు పడక అంటారు-
ఠీవిగా-దర్జాగా వుంటాడు-తన దర్జా గూడ ఆ డబ్బువల్ల వచ్చిందేగా
అయితేనేం రోజూ తననీ-
ముక్కుపచ్చలారని బిడ్డల్నీ -ఏంటా కార్పణ్యం-
మేమేం చేశామని-దేవుడు ఏంటీ దౌర్జన్యం-ఏంబతుకిది-
సుబ్రమణ్యానికి మందులకీ-ఇంజక్షన్లకీ దొంగడబ్బు ధారపోయ డానికా--
డాక్టరు గారు ప్రతీ ఆడమనిషి ఇంటి చరిత్ర వడబోసి తెలుసు కుంటారు
అందుకు వేగుల్లాంటి కుర్రాళ్ళే పనిలోకి దించాడు-
మగాళ్ళకి తెలీకుండా ఆడాళ్ళు వెనకేసు ధన రహస్యాలు గూడా
తెలుసాయనికి
తన దాహానికి అంతులేదు- ఆకటి చిచ్చుతో ఆర్చుకు పోతున్న

# ఆదర్శమూర్తి శ్రీ మండలి

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో తనదైన బాణిని ఏర్పరచుకొన్న గాంధేయవాది, సర్వోదయ సిద్ధాంత అనుష్ఠాత శ్రీ మండలి వెంకట కృష్ణారావుగారి షష్టిపూర్తి ఉత్సవం 1986 ఆగస్టు 4వ తేదీన జరుగుతుంది.

శ్రీ మండలి పేరు చెప్పగానే అవనిగడ్డ గాంధీ క్షేత్రం గుర్తుకు వస్తుంది. ప్రపంచ తెలుగు మహాసభలు గుర్తుకు వస్తాయి, అంతకు మించి ఆంధ్రప్రదేశ్ సమైక్యతకై ఆయన చేసిన కృషి స్మృతిపథంలో మెదులుతుంది. అరవై వసంతాలు నిండిన శ్రీ మండలి జీవిత విశేషాలు, రాజకీయ జీవిత, సాంస్కృతిక రంగం సేవలు మననం చేసుకోవడం ఆయన నిరాడంబర వ్యక్తిత్వాన్ని గుర్తించడమే అవుతుంది.

కృష్ణా జిల్లా పల్లెపాడలో ఆయన 1926 ఆగస్టు 4వ తేదీన జన్మించారు. తండ్రి వెంకట్రామయ్య. తల్లి మహాలక్ష్మమ్మ. అవనిగడ్డ ఉన్నత పాఠశాలలో చదివి శ్రీ మండలి బందరు హిందూ కాలేజీలో ఉన్నత విద్యను అభ్యసించారు.

అయితే పదిహేను సంవత్సరాల వయసులోనే ఆయన గాంధీజీ ప్రబోధాలతో ఉత్తేజితులయ్యారు.

1948-52 మధ్య కృష్ణా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా, 1952-56 మధ్య జిల్లా కాంగ్రెస్ సంఘం కార్యదర్శిగా పనిచేసి జిల్లాలో కాంగ్రెస్ చైతన్యానికి ఎంతో కృషిచేశారు.

గాంధీజీ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆయన అవనిగడ్డలో గాంధి క్షేత్రాన్ని నెలకొల్పారు. 1970లో ఆగ్నేయాసియా దేశాలు పర్యటించారు.



1986 ఆగస్టు 4వ తేదీ
శ్రీ మండలి షష్టిపూర్తి

1972లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి అవనిగడ్డ నియోజకవర్గం నుంచి ఎన్నికైనారు. శ్రీ పి.వి. మంత్రివర్గంలో ఆయన సాంఘిక సంక్షేమ మంత్రిగా పనిచేశారు.

రాష్ట్ర విభజనోద్యమానికి వ్యతిరేకంగా ఆయన సమైక్యతా వీరునిగా పోరాడారు. శ్రీ జలగం వెంగళరావు మంత్రివర్గంలో విద్యామంత్రి అయ్యారు. ఆయన విద్యారంగంలో యెన్నో సంస్కరణలు తలపెట్టారు.

1974లో అఖిల భారత తెలుగు సాంస్కృతికోత్సవాలు, 1975లో ప్రపంచ తెలుగు మహాసభలు ఆయన ఆంధ్రాభిమానానికి, అకుంఠిత కార్యకుశలతకు నిదర్శనాలు. 1981లో మలేసియాలో రెండవ ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహింపజేశారు.

1977 ఉప్పెన సమయంలో బాధితులకు యెంతగానో సహాయ సహకారాలు అందించారు.

పలుమార్లు విదేశీ పర్యటనలు జరిపారు. ప్రభాకర్‌జీ అవార్డు వంటి పలు అవార్డులు పొందారు. మలేషియా ఆంధ్రులు ఆయనను "తెలుగుదాత" బిరుదంతో సత్కరించారు.

ఎన్ని పదవులు అధిరోహించినా, యెన్ని బిరుదులు లభించినా శ్రీ మండలి నిరాడంబరతను విడనాడలేదు.

జీవితంలోను, సమాజం దృక్పథంలోను, ప్రభుత్వ పాలనలోను గాంధేయ సిద్ధాంతాలను ఆచరించిన ధీశాలి శ్రీ మండలి. ఆయన షష్టిపూర్తికి యివే మా శుభాకాంక్షలు.

ఆడాళ్ళ జబ్బులకు అవధులు లేవు--
రాయిరాయి తన గుండె బండరాయి–దాని నిండా ధనాల సంచుల
కిరకిర కరాళ ధ్వనులు–
పద్మ శివతాండవం చేస్తోంది–
ప్రళయకాల రుద్రుని కోపతాప దృక్కులు బుసలు కొడుతు న్నాయి
నవనవలాడే ఆ శరీరం యావత్తు వేడి గాడ్పులు
కరాళ క్రోరల భీకర కేకల రేఖలు
ఏంటానోటిలో వుండు వికార రూపం–
నోటినిండా కారుతున్నది–రక్తం–నుసి–
ఆబాధ రోదనతో బతికేం చేస్తావు?
చావుఖాయం–ఫీజెంత వసూలు చేసావు?
మూడువేలు దాటిందా–మరో మూడు గంటలే నీవు బతుకుతావు–
నీ వంటి నిండా కేన్సరు–నీ రక్తం నిండా విషం విషం–
ఈ నాట్యం ఇంతటితో ఆగేట్టు లేదు–
ఆ కాళ్ళు అంతంత ఎత్తుగా ఎత్తి–కళ్ళెర్రజేసి–
భయానకంగా–అదేంటా చూపు–ప్రక్కన
పర్వతపుత్రిక–ఆభీకర శివరూపాన్ని శాంతింప!
ఎవరిమె–కాలిన శరీరం నిండా బొబ్బర్లేంటి?
నిప్పటించుకుని తగలబడిందా--
భయానకమైన ముఖం నిండా మాడిన రక్తపు మరకలు
నల్ల కప్పుల క్రింద కనుగుడ్లు కదులు తున్నాయి
గాయాలకు మందువేస్తే బతుకుతుందా–
బతుకుతుంది–ఏం బతుకది?
బతకలేక చావలేక పోయింది--
బతుక్కీ చావుకీ మధ్య అడ్డుగీత తొలగి పోయింది
ఆరని అగ్గిలో బతుకు బూడిదయింది
అరగంట చికిత్సకు డాక్టరుకు వందరూపాయల కూలీ–
శివతాండవం పరాకాష్టకు చేరుకుంటోంది–
శివుడు ఒకొక్క అడుగే బలంగా నొక్కివేస్తున్నాడు
రెండు చేతుల్నీ మీదనుంచి క్రిందకు బరువుగా దించుతూ–
కళ్ళను రెండింతలు చేసి ఊర్ధ్వముఖుడై వున్నాడు
జగాలు గజగజలాడుతున్నాయి
సప్త సముద్రాలు– సర్వజీవకోటి
భూమండలం–భూమండల మంతా తల్లడిల్లుతోంది
రెండుజడల జానా–నీవంటి నిండా బొల్లిజల్లెడమేటి?
నిన్ను కార్చిచ్చులా తింటోందీ జబ్బు–దానిపేరేంటి?
ఆరువారాలు మందు తీసుకో–ఆరువేల రూపాయలు ఫీజిచ్చుకో
ఈ గుడ్డి దీపవు బతుకెందుకని నిద్రమాత్రలు తిన్నావా లలితా-
ఇంజక్షనిచ్చి–మాత్రలు మింగించి నిన్ను బతికిస్తా–
నాకూలెంతో తెలుసా–నీమెడలో మెరుస్తున్న పుస్తుల తాడంత–
నా ఆకలిని తీర్చక తప్పదూ–బడబాగ్ని మారు పేరది–
సుబ్రమణ్యం–నేనే–పదేళ్ళలో కోటికి పడగలెత్తి
సీతమ్మ ధారలో పెద్ద భవంతి లేచింది చూడు–
పెద వాల్తేరులో అధునాతన సదుపాయాలతో ధన వంతుల
జబ్బుల నయం కోసం పెద్ద డిస్పెన్సరీ కాంప్లెక్స్–
భీముని పట్నం బీచ్ రోడ్‌లో కొండల మాటున
అయిదెకరాల స్థలముంది–మందుల తయారీ కంపెనీ
స్థాపనకు ప్లానుంది–
చేతినిండా పనులు–బుర్రనిండా ఆశల ఆలోచనల తెరలు
ఇది కల్లోలం–ఆశలవలయం–ఆశయాల శ్మశానం–
ఈ కరాళ నృత్యానికి అంతం లేదు–
ఉద్విగ్నంగా సాగుతున్న నృత్యం నిండా భయం పొరలు
అమానుష అపహాస్యాలు–బతుకు వైకల్ప వికల్పాలు
వికలత్వ హేలలు–వికార కీలలు–విషాద కోరలు!